ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 15, 2026 | సంపుటి - 22 | సంచిక 168 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## అమెరికాలో వీసా మోసాలు

**11మంది భారతీయుల అరెస్ట్**

**నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు**

అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది.

2




## దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వాహనదారులు
- వేర్వేరు ఘటనల్లో ఏడుగురు దుర్మరణం



## శబరిమలలో మహిళలకు ప్రవేశం

**యూటర్న్ తీసుకున్న కేరళ ప్రభుత్వం**

**50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు**

**సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం**

2

## గ్యాస్ దండిగా ఉన్నా.. కృత్రిమ కొరత

**మండిపడ్డ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్**



# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

## కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు



- సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

2

**హైదరాబాద్,మార్చి14(నినాదం):**

తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

- మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా
- అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**హైదరాబాద్,మార్చి14(నినాదం):** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది.

▸▸తరువాయి2లో..

## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

- హర్మూజ్ దాటి భారత్ వైపు రాక
- ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం
- వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

2



## ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

2

**కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం**



దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గత కొంత కాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.



# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి
- నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు
- 22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు

2

**సిద్దిపేట, నినాదం:**

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం క్రుషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు.

# బాటిళ్లలో సరఫరా చేస్తే చర్యలు

- పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు
- తమిళనాడు ఘటనలో డీలర్ షిప్ రద్దు చేసిన కేంద్రం
- ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,మార్చి14(నినాదం):**పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశ వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ ద□ష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావ□తం కాకుండా చూడాలని పేర్కొన్నది.



2

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

7

- కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పొరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ





6

## బుల్లెట్.. బ్యాలెట్ వరకు జీవితం

- దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం
- ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక
- భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం
- ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 కార్యక్రమంలో మంత్రి సీతక్క

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

- షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్
- మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం
- ఎయిర్ స్పేస్ మూసివేతతో ఇక్కట్లు
- 13 అంతర్జాతీయ విమానసర్వీసులు రద్దు
- మొజ్తబా ఆచూకీ చెబితే...10మిలియన్ డాలర్లు
- రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

6

## కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు

- మంత్రులు, అధికారుల బృందాల నిరంతర పర్యవేక్షణ
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు

**బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు**

**వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి**

**రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్**

6

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

గ్రహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కస్టుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గ హ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కత్రిమంగా గ్యాస్ కొరత సష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.



# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

**న్యూఢిల్లీ,మార్చి14(నినాదం):**

భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హార్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హార్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హార్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గ హవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గ్రుహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

# ఇంటికే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

**ముందస్తు బుకింగ్‌తో అధికారుల ఏర్పాట్లు**

**అన్‌లైన్ బుకింగ్ ద్వారా అందుబాటులో సేవలు**

భద్రాచలం :
తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి ప్రధానమైనది. 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి రోజున నిర్వహించే ఈ వార్షిక కళ్యాణ వేడుకను కళ్లారా వీక్షించేందుకు దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. రామదాసు కీర్తనలతో మార్మోగే భద్రాద్రి గిరులు, గోదావరి నది తీరాన జరిగే ఈ అద్భుత ఘట్టం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఏడాది మార్చి 19న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2 వరకు వైభవంగా సాగనున్నాయి. భక్తుల రద్దీని ద ష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా ఈసారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే భక్తుల కోసం టికెట్ బుకింగ్ , రాలేని భక్తుల కోసం ఇంటికే తలంబ్రాలను పంపే వినూత్న ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. ఈ మహోత్సవంలో అత్యంత ముఖ్యమైన శ్రీ సీతారాముల వార్షిక కళ్యాణం మార్చి 27న జరగనుండగా, మరుసటి రోజు అనగా మార్చి 28న శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఆలయ అధికారులు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం భక్తులు భద్రాచలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. వెబ్‌సైట్ హోమ్ పేజీలోని 'శ్రీరామనవమి టికెట' లింక్‌పై క్లిక్ చేసి, తమకు నచ్చిన కళ్యాణం లేదా పట్టాభిషేకం సెక్టార్‌ను ఎంచుకుని నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సదుపాయం లేని వారు మార్చి 15 నుంచి భద్రాచలం రామాలయ ప్రధాన కౌంటర్, తానీషా కళ్యాణ మండపం, గోదావరి బ్రిడ్జ్ వద్ద ఉన్న దేవస్థానం విచారణ విభాగం లేదా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా నేరుగా టికెట్లు పొందవచ్చు. దూర ప్రాంతాల్లో ఉండి భద్రాచలానికి రాలేని భక్తుల కోసం కూడా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 5,000 లేదా రూ. 1,116 టికెట్లు బుక్ చేసుకుంటే, వారి గోత్ర నామాలతో ఆలయంలో కళ్యాణం నిర్వహిస్తారు. అంతేకాకుండా, స్వామివారి ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇళ్లకే చేర్చేందుకు లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక సేవలను అందిస్తోంది. రూ. 151 చెల్లించి సవి ప ఆర్టీసీ కౌంటర్లలో లేదా ఆన్‌లైన్ ద్వారా తలంబ్రాలను బుక్ చేసుకుంటే, ఉత్సవాల అనంతరం వాటిని ఇంటికే డెలివరీ చేస్తారు. ఈ ఏడాది సుమారు 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, 2 లక్షల చిన్న లడ్డూలు , 3 వేలకు పైగా మహా లడ్డూలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చాయి.



# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలక ష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం వి<కు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం వి ద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ `లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రావి ణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై ద ష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ప్రక తి వైపరీత్యాల ద ష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

## అమెరికాలో వీసా మోసాలు

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితా బెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్లుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

## శబరిమలలో మహిళలకు ప్రవేశం

తిరువనంతపురం:
50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ వి టింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

## దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్, నినాదం:
వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇకపోతే అతి వేగం, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం ప్రాణాలకు ప్రమాదం అని అధికారులు చెబుతున్నారు. అయితే కొంతమంది డ్రైవర్లు ఇవి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని గంటల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో భారీ ప్రాణ నష్టం సంభవించింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తండ్రీ కొడుకులు అమృత్ గౌడ్(51), రిశివర్ధన్ గౌడ్(13) తో పాటు సాయి గౌడ్(32) ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి వద్ద ఆటో, స్కూటీ ఢీకొన్న ఘటనలో శ్రీనివాస్, విజయ్ అనే ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు డైవర్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## గ్యాస్ దండిగా ఉన్న కృత్రిమ కొరత

**హైదరాబాద్, నినాదం:**

దేశంలో గ్యాస్ కొరత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కొంతమంది కావాలనే కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. 'యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం పెరగలేదు. మోదీ ప్రభుత్వం ఈ ధరలను నియంత్రణలో పెట్టింది. గతంలో గ్యాస్ ధర రూ.1,200 ఉంటే.. మోదీ ప్రభుత్వం రూ.900లకు తగ్గించింది. మూసీ పునరుజ్జీవానికి రూ.7వేల కోట్లు అంటున్నారు. మూసీ ప్రాజెక్టుకు భాజపా వ్యతిరేకం కాదు. అయితే, 50 మీటర్ల బఫర్ జోన్ అనేది అవసరం లేదు. గాంధీ విగ్రహం ఏర్పాటుకు 100 ఎకరాలు కావాలా? గుజరాత్‌లో ఎవరికీ నష్టం లేకుండా సబర్మతి ప్రాజెక్టు పూర్తి చేశాం' అని రామచందర్‌రావు అన్నారు.

## ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

**న్యూఢిల్లీ, నినాదం:**



దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యిల వాడకానికి అధికారికంగా అనుమతి నిచ్చింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో గతంలో కట్టెల పొయ్యిలు, బొగ్గు వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత కారణంగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కేంద్రం, ఈ నిబంధనలను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వంట కోసం ఇబ్బంది పడకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గ్యాస్ సంక్షోభం నుంచి ఉపశమనం పొందే వరకు ఈ అనుమతి వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కట్టెల పొయ్యిలకు అనుమతి ఇచ్చినప్పటికీ, కాలుష్యం మరీ పెరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. వీలైనంత వరకు పొగ తక్కువగా వచ్చే పద్ధతులను పాటించాలని కోరింది. కేవలం నివాస అవసరాలకు మాత్రమే ఈ అనుమతి ఉంటుంది. బహిరంగంగా పెద్ద ఎత్తున కాల్చడంపై ఆంక్షలు కొనసాగుతాయి. కేంద్రం నిర్ణయం పట్ల ఢిల్లీలోని మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం, పైగా కొరత ఉండటంతో కట్టెల పొయ్యిలు ఇప్పుడు పెద్ద ఊరటనిస్తాయని భావిస్తున్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India**
**జడ్చర్ల-I బ్రాంచ్ (SOL ID: 34620) - మహబూబ్‌నగర్ రీజియన్,**
ఫోన్: 6301841188,
ఇ-మెయిల్ ఐడి: ubin0534625@unionbankofindiabank

Ref: 34620/SARFAESI/Possession Notice/48832103/2025-26, Date: 09-03-2026

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జడ్చర్ల-I** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 23-12-2025** ప్రకారము 1. **దరఖాస్తుదారు: శ్రీమతి బ్యాండం భీమమ్మ, భర్త గోపాల్ బ్యాండం,** చిరునామా-1: ఇంటి నెం. 13-1374/5/ఏ6, న్యూ సరస్వతి నగర్ కాలనీ, ప్లాట్ నెం. 24, సర్వే నెం. 105, బిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల దగ్గర, బాదేపల్లి, కల్వకుర్తి రోడ్, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509301, మొబైల్ నెం. 9848536362 ...చిరునామా-2: ఇంటి నెం. 1-3, నెక్కొండ, గంగాపూర్, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం -509301, మొబైల్ నెం: 9848536362, 2. **దరఖాస్తుదారు: శ్రీ బ్యాండం గోపాల్, తండ్రి బ్యాండం పెంటయ్య,** చిరునామా-1: ఇంటి నెం. 13-1374/5/ఏ6, న్యూ సరస్వతి నగర్ కాలనీ, ప్లాట్ నెం. 24, సర్వే నెం. 105, బిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల దగ్గర, బాదేపల్లి, కల్వకుర్తి రోడ్, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509301, మొబైల్ నెం. 9848536362 ...చిరునామా-2: ఇంటి నెం. 1-3, నెక్కొండ, గంగాపూర్, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం -509301, మొబైల్ నెం: 9848536362 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 31,97,412.78 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల పన్నెండు మరియు పైసలు డెబ్బై ఎనిమిది మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **09 మార్చి, 2026**న **స్వాధీనం చేసుకోవడమైనదని** రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 31,97,412.78 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల పన్నెండు మరియు పైసలు డెబ్బై ఎనిమిది మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల** క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల యొక్క వివరణ**
**శ్రీమతి బ్యాండం భీమమ్మ, భర్త బ్యాండం గోపాల్ కు చెంది ఉండి** తెలంగాణ రాష్ట్రం-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల పోస్ట్ మరియు మున్సిపాలిటీ, బాదేపల్లి, బిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల దగ్గర ఉన్న సర్వే నెం. 105లో 210.00 చ॥గ॥లు దానికి సమానమైన 176.04 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 24తో నివాస భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** ప్లాట్ నెం. 25, **ఉత్తరం:** 20' అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 23.

**తేది: 09.03.2026** — **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం: జడ్చర్ల — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**జడ్చర్ల బ్రాంచ్ - I SOL ID: 34620.**



**SHRIRAM Finance**
**శ్రీరామ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

**అమ్మకం గురించి రుణగ్రహీతకు సమాచారం అందించే నోటీసు**

*[30 రోజుల నోటీసు — సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 — రూల్ 8(6)]*

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వనపర్తి బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద తేదీ **24.05.2025** నాటి డిమాండ్ నోటీసు జారీ చేసి **రూ.32,43,499/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) నిర్దేశిత గడువులోగా చెల్లించవలసిందిగా కోరారు. మీరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధికృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) కింద స్థిరాస్తి సెక్యూర్ అస్తులను **సింబాలిక్ స్వాధీనం** (Symbolic Possession) చేసుకున్నారు.

| | |
|---|---|
| రుణ(గ్రహీత(లు)/సహ-రుణ(గ్రహీత(లు)/హామీదారు(లు) పేరు(లు) & చిరునామా(లు) | 1) **ధుసాలి జీవన్ హరి రాథోడ్,** తండ్రి ధుసాలి కేతవత్ హర్యా రాథోడ్, వయస్సు:45 సం., వృత్తి:లేబర్ కాంట్రాక్టర్, ఇం.నెం.2-74, మాన్య థాండా, అప్పాయిపల్లి (గ్రా.), ముణ్ణానూర్ (మ.), వనపర్తి (జి.), పిన్:509201, ఫోన్:9920046225. 2) **అంజనేయులు ఎన్లవత్,** తండ్రి ఎన్లవత్ లాల్యా నాయక్, వయస్సు:40 సం., వృత్తి:RTC కండక్టర్, ఇం.నెం.5-12, తెల్లరల్లపల్లి (గ్రా.), కేతేపల్లి (మ.), వనపర్తి (జి.), పిన్:509120, ఫోన్:8008849403. 3) **తులసి జీవన్ రాథోడ్,** భర్త ధుసాలి జీవన్ హరి రాథోడ్, వయస్సు:30 సం., వృత్తి:గృహిణి, ఇం.నెం.2-74, మాన్య థాండా, అప్పాయిపల్లి (గ్రా.), ముణ్ణానూర్ (మ.), వనపర్తి (జి.), పిన్:509201, ఫోన్:9867806944. |
| రుణ ఖాతా నెం. | **WANAPTF2305310001** |
| డిమాండ్ నోటీసు తేది | 24.05.2025 |
| బకాయి మొత్తం | **రూ.32,43,499/-** |
| సింబాలిక్ స్వాధీన తేది | 08.09.2025 |

**షెడ్యూల్-I**
**ధుసాలి జీవన్ హరి రాథోడ్** ఆస్తి — తనఖా పత్రం తేదీ 31.05.2023, డాక్యుమెంట్ నెం.**7323/2023**, సబ్-రిజిస్ట్రార్ వనపర్తి. **ప్లాట్ నెం.41,** విస్తీర్ణం **133.33 చ.గ.,** సర్వే నెం.572/2/2/e, బ్లాక్ నెం.47, వనపర్తి మునిసిపాలిటీ & జిల్లా, సరిహద్దులు: తూర్పు వైపు: ఇతరుల స్థలం; పడమర వైపు: 30 అడుగుల రోడ్డు; ఉత్తర వైపు: ప్లాట్ నెం.42; దక్షిణ వైపు: 20 అడుగుల రోడ్డు.

**షెడ్యూల్-II**
ప్లాట్ నెం.87, విస్తీర్ణం **166.66 చ.గ.,** సర్వే నెం.571/1B, బ్లాక్ నెం.48, వనపర్తి మునిసిపాలిటీ & జిల్లా, సరిహద్దులు: తూర్పు వైపు: 20 అడుగుల రోడ్డు; పడమర వైపు: ఇతరుల ప్లాట్; ఉత్తర వైపు: ప్లాట్ నెం.88; దక్షిణ వైపు: 30 అడుగుల రోడ్డు.

**షెడ్యూల్-III**
ప్లాట్ నెం.88, విస్తీర్ణం **162.65 చ.గ.,** సర్వే నెం.571/1B, బ్లాక్ నెం.1, వనపర్తి మునిసిపాలిటీ & జిల్లా, సరిహద్దులు: తూర్పు వైపు: 20 అడుగుల రోడ్డు; పడమర వైపు: ఇతరుల స్థలం; ఉత్తర వైపు: ప్లాట్ నెం.89; దక్షిణ వైపు: ప్లాట్ నెం.87.

కాబట్టి, మీరు సేల్ నోటీసు ప్రచురణ తేదీకి ముందు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు అనుషంగిక వ్యయాలతో కలిపి చెల్లించినపక్షంలో, ఆస్తి అమ్మకానికి మరింత చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.


**గమనిక:** "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" వారు NCLT, చెన్నై ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" వారిలో విలీనమైనారు. అనంతరం "**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**"గా పేరు మార్చబడింది, 30.11.2022 నుండి అమలులోకి వచ్చింది, మార్పు తేది 30-11-2022 నాటి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం.

**తేది : 14.03.2026** — **అధికృత అధికారి**
**ప్రదేశం : మహబూబ్‌నగర్** — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**


## బాటిళ్లలో సరఫరా చేస్తే చర్యలు

ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గహవినియోగ ఎల్పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గ హ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్లు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు



అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ.ఉష్ణోగ్రతలు పెరగడం , వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం | తెలంగాణ
15 మార్చి 2026
ninadam.in

# ఎల్పిజి గ్యాస్‌ను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం**

**జిల్లాలో గృహ అవసరాలకు ఎలాంటి కొరత లేదు**

**విపత్కర పరిస్థితుల్లో సేవా భావంతో పనిచేయండి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**



నాగర్ కర్నూల్ మార్చి 14 (నినాదం) జిల్లాలో గృహ అవసరాలకు వినియో గించే వంటగ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. శని వారం కలెక్టరేట్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, పౌర సరఫ రాల శాఖ అధికారులు, డీటీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనే సేవా భావంతో పని చేయాల్సిన అవ సరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు జిల్లాలోని 17 గ్యాస్ ఏజెన్సీల ద్వారా రోజువారి పంపిణీ ప్రక్రియ,నిలువలు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎల్పీజీ డీలర్ల దగ్గర బుకింగ్ స్టాక్, సరఫరాపై సమా వేశంలో సమీక్షించి ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, ఎల్పీజీ గ్యాస్ ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు చెందిన వసతి గృహా లు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్ర మాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవ సరాలకు వినియోగించినా, స్టాక్ నిల్వ చేసినా చర్యలు తప్పవని, పౌర సరఫ రాల శాఖ అధికారులు, డీటీలు, ఎస్ఐల తో కూడిన ఐదు బృందాలను ఏర్పాటు చేశామని, హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎల్.పీ.జీ సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే, నిత్యావసర సరకుల చట్టం, 1955 ప్రకారం.. కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య దుకాణాల నుండి స్వాధీనం చేసుకుని వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని అధికారుల కు సూచించారు. హోటళ్లు, రెస్టారెం ట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్ల ను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలకు, ఆసుపత్రులకు, అంగన్వాడీ కేంద్రాలకు, అనాథాశ్రమాలకు ఇండెంట్ లు అందిన వెంటనే జాప్యానికి తావు లేకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని ఏజెన్సీల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థు లు, రోగులు, వారి అటెండెంట్లకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకూడదని అన్నారు. ఆసుపత్రులలో ఇన్ పేషంట్ల సంఖ్యకు అనుగుణంగానే సిలిండర్లు ఇండెంట్ పెట్టేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయా లని డి.ఎం. హెచ్.ఓ ను ఆదేశించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వినియోగదారు లకు డెలివరీ జరగాలన్నారు. సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని, అధికారులు తనిఖీలు నిర్వ హించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావే శాన్ని జిల్లాలోని పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజర య్యారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసం ఫరాల శాఖ అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థల అధికారులు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్

# మరింత పటిష్టం దిశగా అడుగులు



**ఖమ్మం, మార్చి 14(నినాదం ):** జిల్లా పార్టీ కార్యాలయంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైతుబజార్ అడ్డా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజులి హాజరై నూతన కార్యవర్గ సభ్యు లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతు ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తు న్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. బి ఆర్ టి యు ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చే ముందు ఆటో కార్మికులకు అనేక హామీ లు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పగడాల నాగరాజు విమర్శిం చారు. ఆటో కార్మికుల సంక్షేమం, భీమా, రుణ సదుపాయాలు, పార్కింగ్ స్థలాల వంటి సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. బి ఆర్ ఎస్ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎండివై పాషా, ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్యాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, జిల్లా నాయకులు షేక్ కలీం, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జానీ భాయ్, రైతు బజార్ అడ్డా కమిటీ సభ్యులు తాటి వెంకటి (అధ్యక్షులు), అడ్డ వైస్ ప్రెసిడెంట్ పాషా, అడ్డ కార్యదర్శి జిలాని, జాయింట్ సెక్రటరీ నాని (నరేందర్), కోశాధికారి నాగరాజు, కమిటీ మెంబర్లు షరీఫ్ షేక్, షేక్ నన్నే, ఏ రవి, ఎండి దస్తగిరి (బబ్బులు) తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**కొత్తగూడెంలోని సన్ డయాగ్నొస్టిక్ సెంటర్ పరిశీలన**



**కొత్తగూడెం, మార్చి14(నినాదం):** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్వంచలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ప్రస్తుతం 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంగా కొనసాగుతున్న ఈ ఆశ్రమ పాఠశాలలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును కూడా ఆయన సందర్శించారు. హెల్త్ క్యాంపులో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, అవసరమైన ఔషధాలు మరియు వైద్య సిబ్బంది విధుల నిర్వహణపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షల కాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతులను కూడా ఆయన పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట చేసే విధానం వంటి అంశాలను పరిశీలించి వంట సిబ్బందికి పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషకాహారంతో కూడిన, నాణ్యమైన ఆహారం సమయానికి అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరీక్షల కాలంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు తగిన ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలోని సన్ దయాగ్నొస్టిక్ సెంటర్‌ను కూడా సందర్శించడం జరిగినది కార్యాలయ వ్యవహారణ గమనించడం జరిగినది రికార్డులు పరిశీలించడం జరిగినది. గుర్తించినలోపాలను సరి చేసుకోవాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండ పోలీసులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు




**ఆర్మూర్, మార్చి 14 ( నినాదం):** బాల్కొండ గ్రామానికి చెందిన ముగ్గురు మైనార్టీ యువకులపై బాల్కొండ పోలీసులు చితకబాదిన ఘటనపై శుక్రవారం రోజున బాధితుడు ఇర్ఫాన్ ఖాన్, మర్కజ్ కమిటీ ఉపాధ్యక్షులు సైతం కలిసి మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో శనివారం మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్కొండ కు చెందిన ముగ్గురు యువకులు ఇటీవల జరిగిన ఒక గొడవ విషయంలో పోలీసులు ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి చితికాబాదిన విషయం పై బాల్కొండ పోలీసులపై జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ కమిషనర్ కు, ఆర్మూర్ డివిజన్ ఏసిపికి, ఆర్మూర్ సి ఐ లకు, గత వారం రోజుల క్రితమే ఫిర్యాదు చేసినప్పటికీ, ఉన్నతాధికారులు, అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో, కనీసం విచారణ చేపట్టక పోవడంతో, మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించి న్యాయం కోసం ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. మానవ హక్కుల కమిషన్ అధికారులు స్పందించి, ఈ సంఘటనకు పాల్పడ్డ పోలీసులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకలు



**ఆర్మూర్, మార్చ్ 14 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో టిఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల మండల అధ్యక్షుల అధ్యక్షతన ఆయా మండల కేంద్రాల్లో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయా మండలాల, టిఆర్ఎస్ పార్టీ తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మోర్తాడ్ మండలంలో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగా నిత్యానంద్, ఉప సర్పంచ్ సామా శ్రీనివాస్ మోర్తాడ్ లోని హనుమాన్ ఆలయంలో దీక్షాపరులకు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# చెంచుల ఆర్థిక పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆరా

**గవర్నర్‌కు నల్లమల్ల పెద్దపులి ఛాయాచిత్రం జ్ఞాపికగా అందజేసిన కలెక్టర్, ఎస్పీ**



**నాగర్ కర్నూల్ మార్చి 14 (నినాదం) :** నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులతో సమగ్రంగా చర్చించారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్‌లోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల్ల అడవుల్లోని వివిధ చెంచు పెంటల్లో జీవిస్తున్న గిరిజనుల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, వారి సంస్కృతి గురించి స్థానిక అధికారులను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న చెంచు పెంటల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సోలార్ విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల వివరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు వివరించారు. అదేవిధంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలపై కూడా అధికారులు గవర్నర్‌కు సమగ్ర సమాచారం అందించారు. నల్లమల్ల అడవుల్లోని వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై కూడా జిల్లా అటవీ శాఖ అధికారులు గవర్నర్‌కు వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వివరాలను జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రాం రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు అందజేశారు. నల్లమల్ల అరణ్య ప్రాంతంలోని సహజ సౌందర్యం, వన్యప్రాణి సంపదను ప్రతిబింబించేలా ఈ ఛాయాచిత్రం ఉండటంతో గవర్నర్ ప్రత్యేకంగా కలెక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### కందకుర్తి పుష్కర ఘాట్‌ను

# సందర్శించిన సుదర్శన్ రెడ్డి, కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి , మార్చి 14 (నినాదం ):** రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే ఏడాది 2027లో జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పనుల గురించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి, మంజీర, హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగ మంగా ప్రసిద్ధి గాంచిన కందకుర్తి ప్రాంతానికి పుష్కర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. గత పుష్కరాలను బట్టి చూస్తే ఈసారి కూడా ప్రతి రోజు సగటున రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పక్కాగా పనులు జరిపించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు, దుస్తులు మార్చుకునే గదులు వంటివి అందుబాటులో ఉండాలన్నారు. వీఐపీ, వీవీఐపీల కోసం కొత్తగా మరో ఘాట్ నిర్మించాలని సూచించారు. అన్ని ఘాట్ల వద్ద భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా రేయిలింగ్, రక్షణ కంచె ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, పుష్కర ఘాట్ వద్ద అవసరమైన వాటికి పెయింటింగ్ చేయించి ఆకట్టుకునే రీతిలో పరిసరాలను ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.

# డ్రగ్స్‌పై యుద్ధానికి అందరూ కలిసిరావాలి

**యువతే లక్ష్యంగా మత్తు ముఠాలు..**

**సరదాగా మొదలైన చెడు అలవాట్లతోనే భవిష్యత్తు నాశనం..**

**కెఎలఆర్ ఫార్మసీ కాలేజీలో "పిల్లల భద్రత – డ్రగ్స్‌కు అడ్డుకట్ట"పై అవగాహన**



**కొత్తగూడెం, మార్చి13(నినాదం):** డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర పరిస్థితులు సృష్టిస్తోందని, దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కెఎలఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో "పిల్లల భద్రత – డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలు, వాటిని ఎలా అరికట్టాలనే అంశాలపై అవగాహన పొందారు. గముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు తోట దేవీ ప్రసన్న మాట్లాడుతూ.. యువతే దేశ భవిష్యత్తు అని, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి విద్యార్థులదేనని అన్నారు. అయితే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు వాటి నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా సమాచారం అందించవచ్చని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడంలో యువత, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, సమాచారం తెలిసినా వెంటనే ప్రభుత్వ హెల్ప్‌లైన్ 1908 కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషిక ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా 8712671111 వాట్సాప్ నెంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ నూకల సరిత రంగారావు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చదువు, క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎలఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.నాగమణి, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.సుజాత, పాల్వంచ సీఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కార్పొరేటర్లు సీరపు సుగుణ, భవిత, నరేష్, కొత్వాల విమలాదేవి, డి.మణి, బాలు నాయక్, పైడిపల్లి జయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఐఎన్టీయూసి కొత్తగూడెం ఏరియా సెక్రటరీ రజాక్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేసి, సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు తాము కూడా సహకరిస్తామని తెలిపారు.

# ఆసరా గోడ పత్రికల విడుదల



**గద్వాల ప్రతినిధి మార్చి 14( నినాదం):** ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు మరియు అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.


SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

**అమ్మకం గురించి రుణగ్రహీతకు సమాచారం అందించే నోటీసు**

*[30 రోజుల నోటీసు — సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 — రూల్ 8(6)]*

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, గాద్వాల్ బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద తేదీ **24.05.2025** నాటి డిమాండ్ నోటీసు జారీ చేసి **రూ.49,45,075/-** (రూపాయలు నలభై తొమ్మిది లక్షల నలభై అయిదు వేల డెబ్బై అయిదు మాత్రమే) నిర్దేశిత గడువులోగా చెల్లించవలసిందిగా కోరారు. మీరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధికృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) కింద స్థిరాస్తి సెక్యూర్ అస్తులను సింబాలిక్ స్వాధీనం (Symbolic Possession) చేసుకున్నారు.

| | |
|---|---|
| రుణ(గ్రహీత(లు)/సహ-రుణ(గ్రహీత(లు)/హామీదారు(లు) పేరు(లు) & చిరునామా(లు) | 1) గీత బొబ్బాల, భర్త బొబ్బాల శివప్రసాద్ రెడ్డి, వయస్సు:44 సం., వృత్తి:చికెన్ పౌల్ట్రీ వ్యాపారం, ఇం.నెం.87/1369-104, మారుతీ నగర్, జ్యుడీషియల్ కాలనీ సమీపం, కర్నూలు (జి.), పిన్:518001, ఫోన్:9121094030. 2) బొబ్బాల చరణ్ రెడ్డి, తండ్రి బొబ్బాల శివ ప్రసాద్ రెడ్డి, వయస్సు:25 సం., వృత్తి:చికెన్ పౌల్ట్రీ వ్యాపారం, ఇం.నెం.87/1369-104, మారుతీ నగర్, జ్యుడీషియల్ కాలనీ సమీపం, కర్నూలు (జి.), పిన్:518001, ఫోన్:9121094030. 3) బొబ్బాల శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి బొబ్బాల శాంతి రెడ్డి, వయస్సు:53 సం., వృత్తి:చికెన్ పౌల్ట్రీ వ్యాపారం, ఇం.నెం.87/1369-104, మారుతీ నగర్, జ్యుడీషియల్ కాలనీ సమీపం, కర్నూలు (జి.), పిన్:518001, ఫోన్:9963263001. |
| రుణ ఖాతా నెం. | GADWLTF2110140001 |
| డిమాండ్ నోటీసు తేది | 24.05.2025 |
| బకాయి మొత్తం | రూ.49,45,075/- |
| సింబాలిక్ స్వాధీన తేది | 08.09.2025 |

**ఆస్తి వివరణ (షెడ్యూల్)**

బొబ్బాల శివప్రసాద్ రెడ్డి ఆస్తి — తనఖా పత్రం తేదీ 16.10.2021, డాక్యుమెంట్ నెం.**14801/2021**, సబ్-రిజిస్ట్రార్ కల్లూర్. ఓపెన్ ప్లాట్ నెం.24-B మరియు 18-A, బ్లాక్ 'B'లో, సర్వే నెంబర్లు 87/1, 87/2, 88/1, 88/2, 88/3, 95/1, 95/2, LP నెం.180/83, ప్లాట్ కొలతలు: తూర్పు-పడమర 46'6", ఉత్తర-దక్షిణ 40'2", తూర్పు-పడమర ఉత్తర వైపు శూన్యం, తూర్పు-పడమర దక్షిణ వైపు 23 అడుగులు, ఉత్తర-దక్షిణ తూర్పు వైపు 47 అడుగులు, ఉత్తర-దక్షిణ పడమర వైపు 40 అడుగులు, మొత్తం విస్తీర్ణం 257.77 చ.గ., జోహరాపురం గ్రామం, కల్లూర్ మండలం, కల్లూర్ మునిసిపాలిటీ, కర్నూలు జిల్లా, సరిహద్దులు: తూర్పు వైపు: 33 అడుగుల వెడల్పు రోడ్డు; పడమర వైపు: V. హరికకు అమ్మిన మిగిలిన స్థలం; ఉత్తర వైపు: 60 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణ వైపు: ప్లాట్ నెం.24-B మరియు 18-A.

కాబట్టి, మీరు సేల్ నోటీసు ప్రచురణ తేదీకి ముందు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు అనుషంగిక వ్యయాలతో కలిపి చెల్లించినపక్షంలో, ఆస్తి అమ్మకానికి మరింత చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**గమనిక:** "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" వారు NCLT, చెన్నై ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" వారిలో విలీనమైనారు. అనంతరం "**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**"గా పేరు మార్చబడింది, 30.11.2022 నుండి అమలులోకి వచ్చింది, మార్పు తేదీ 30-11-2022 నాటి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం.

తేది : 14.03.2026 — అధికృత అధికారి
ప్రదేశం : మహబూబ్‌నగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

**అమ్మకం గురించి రుణగ్రహీతకు సమాచారం అందించే నోటీసు**

*[30 రోజుల నోటీసు — సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 — రూల్ 8(6)]*

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వనపర్తి బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద తేదీ **24.05.2025** నాటి డిమాండ్ నోటీసు జారీ చేసి **రూ.35,63,296/-** (రూపాయలు ముప్పై అయిదు లక్షల అరవై మూడు వేల రెండు వందల తొంభై ఆరు మాత్రమే) నిర్దేశిత గడువులోగా చెల్లించవలసిందిగా కోరారు. మీరు నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధికృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) కింద స్థిరాస్తి సెక్యూర్ అస్తులను సింబాలిక్ స్వాధీనం (Symbolic Possession) చేసుకున్నారు.

| | |
|---|---|
| రుణ(గ్రహీత(లు)/సహ-రుణ(గ్రహీత(లు)/హామీదారు(లు) పేరు(లు) & చిరునామా(లు) | 1) D పవన్ కుమార్, తండ్రి జగదేశ్వర్ రెడ్డి, వయస్సు:40 సం., వృత్తి:పాల వ్యాపారం, ఇం.నెం.17-1-39, సుబ్రమణ్య పార్క్ వెనుక వైపు, సైదాబాద్ (గ్రా.&మ.), హైదరాబాద్ (జి.), పిన్:500059, ఫోన్:6300067594. 2) D భాగ్యమ్మ, భర్త D పవన్ కుమార్, వయస్సు:35 సం., వృత్తి:గృహిణి, ఇం.నెం.17-1-39, సుబ్రమణ్య పార్క్ వెనుక వైపు, సైదాబాద్ (గ్రా.&మ.), హైదరాబాద్ (జి.), పిన్:500059, ఫోన్:8106004979. 3) V విజయ్ కుమార్, తండ్రి V రాములు, వయస్సు:45 సం., వృత్తి:రియల్ ఎస్టేట్, ఇం.నెం.45-53/1, KDR నగర్, వనపర్తి (మ.&జి.), పిన్:509103, ఫోన్:9490985779. |
| రుణ ఖాతా నెం. | WANAPTF2303300009 |
| డిమాండ్ నోటీసు తేది | 24.05.2025 |
| బకాయి మొత్తం | రూ.35,63,296/- |
| సింబాలిక్ స్వాధీన తేది | 05.09.2025 |

**ఆస్తి వివరణ (షెడ్యూల్)**

**D పవన్ కుమార్** ఆస్తి — తనఖా పత్రం తేదీ 29.03.2023, డాక్యుమెంట్ నెం.**3513/2023**, సబ్-రిజిస్ట్రార్ మహబూబ్‌నగర్. ప్లాట్ నెం.7, విస్తీర్ణం **1195.83** చ.గ., సర్వే నెం.636/2A, వార్డ్-12, బ్లాక్-2, యేదిర గ్రామం, మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ, సరిహద్దులు: తూర్పు వైపు: 50 అడుగుల రోడ్డు; పడమర వైపు: ఇతరుల స్థలం; ఉత్తర వైపు: ప్లాట్ నెం.8; దక్షిణ వైపు: ప్లాట్ నెం.5 (MOD ప్లాట్ నెం.6 ప్రకారం).

కాబట్టి, మీరు సేల్ నోటీసు ప్రచురణ తేదీకి ముందు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు అనుషంగిక వ్యయాలతో కలిపి చెల్లించినపక్షంలో, ఆస్తి అమ్మకానికి మరింత చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**గమనిక:** "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" వారు NCLT, చెన్నై ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" వారిలో విలీనమైనారు. అనంతరం "**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**"గా పేరు మార్చబడింది, 30.11.2022 నుండి అమలులోకి వచ్చింది, మార్పు తేదీ 30-11-2022 నాటి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం.

తేది : 14.03.2026 — అధికృత అధికారి
ప్రదేశం : మహబూబ్‌నగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

**SARFAESI యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) కింద సింబాలిక్ స్వాధీన నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ వారిలో విలీనమైనారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా మార్చబడింది, సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ తేది 13-11-2022) యొక్క అధికృత అధికారి అయిన నేను క్రింద తెలిపిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేసి బకాయి మొత్తం చెల్లించమని కోరితిని. రుణగ్రహీతలు మొత్తం చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు **సెక్షన్ 13(4)** కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **14.03.2026** తేదీన క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** (Symbolic Possession) చేసుకున్నట్లు రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.

| | |
|---|---|
| రుణ(గ్రహీత(లు)/సహ-రుణ(గ్రహీత(లు)/హామీదారు(లు) పేరు & చిరునామా | 1) వెంకట్ నాయక్ S @ శ్రీ సభావత్ వెంకట్ నాయక్, తండ్రి సభావత్ రాజ్యా నాయక్, వయస్సు:40 సం., వృత్తి:రియల్ ఎస్టేట్, ఇం.నెం.4-151, సింగమ్మగూడ థాండా, రంగారెడ్డిగూడ (గ్రా.), బాలానగర్ (మ.), మహబూబ్‌నగర్ (జి.), పిన్:501202, ఫోన్:9553357777. 2) కౌసల్య, భర్త వెంకట్ నాయక్ S, వయస్సు:35 సం., వృత్తి:గృహిణి, ఇం.నెం.4-151, సింగమ్మగూడ థాండా, రంగారెడ్డిగూడ (గ్రా.), బాలానగర్ (మ.), మహబూబ్‌నగర్ (జి.), పిన్:501202, ఫోన్:9553357777. 3) వల్యా, తండ్రి తుల్యా, వయస్సు:55 సం., వృత్తి:రియల్ ఎస్టేట్, ఇం.నెం.4-87, అంజమ్మ థాండా, రంగారెడ్డి గూడ (గ్రా.), ఫరూఖ్‌నగర్ (మ.), మహబూబ్‌నగర్ (జి.), పిన్:509202. |
| డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం | రూ.54,98,960/- *(రూపాయలు యాభై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై మాత్రమే)* |

**స్థిరాస్తి వివరణ**

**SHADNTF2401310007:** ఆస్తి వివరణ: G+3 ఇల్లు నెం.9-37-T3, బాలానగర్ గ్రామపంచాయతీ మరియు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. *(రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు)*

సాధారణ ప్రజలకు ఈ నోటీసు ద్వారా హెచ్చరించడమైనది: **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధికృత అధికారి పై తెలిపిన స్థిరాస్తిని చట్టబద్ధంగా సింబాలిక్ స్వాధీనంలో కలిగి ఉన్నారు. రుణగ్రహీతలు లేదా ఏ వ్యక్తి అయినను ఈ నోటీసు అందిన తర్వాత, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పై తెలిపిన సెక్యూర్ అస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా విధంగా బదిలీ చేయరాదు / వేరుచేయరాదు.

తేది : 14.03.2026 — అధికృత అధికారి
ప్రదేశం : బాలానగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గ్రామాల రూపురేఖలు మారుస్తున్న సాహస్ స్వచ్ఛంద సంస్థ

## హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాలలో సాహస్ స్వచ్ఛంద సంస్థ సేవలు భేష్...

## తడి,పొడి ప్రమాదకర చెత్తపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు





**హుస్నాబాద్, మార్చి 14(నినాదం)**

కాలుష్యం అంటే ఇదివరకు రోజుల్లో పట్టణాలే గుర్తుకు వచ్చేవి కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితులలో గ్రామాలు సైతం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం పట్టణాలకే పరిమితమైనటువంటి ప్లాస్టిక్ గ్రామాలలోకి సైతం ప్రవేశించి గ్రామాల మెరుగైన వాతావరణాన్ని దెబ్బతిస్తుంది. గ్రామాలలో సైతం ఈ చెత్త ఎలా వేయాలి అని అవగాహన లేకపోవడంతో ఎన్నో గ్రామాలు వీటి వల్ల ఇబ్బందులకు గురయ్యాయి. కానీ ఇప్పుడు గ్రామాలలో సహస్ స్వచ్ఛంద సంస్థ వచ్చిన నుండి తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్తను మూడు విభాగాలుగా సేకరిస్తూ గ్రామాలలోని ప్రజలకు అవగాహనను కల్పిస్తూ సేకరించిన చెత్త ద్వారా గ్రామాలకు ఆదాయాన్ని కూడా సమకూరుస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాలలో సాహస్ స్వచ్ఛంద సంస్థ యొక్క సేవలు వారి ప్రతినిధుల ద్వారా అందుతున్నాయి. మండలంలోని 17 గ్రామాలలో ఈ సంస్థ వచ్చిన తర్వాత ఆ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ మూడు రకాల ఇలా వేరు చేసి ఇవ్వాలని అని చెబుతూ ఈ మూడు రకాల చెత్తల వల్ల ఎలాంటి ప్రమాదాలు ఉంచి ఉన్నాయి ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్తలను వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే లాభాలను ప్రజలకు చెబుతూ గ్రామాలలో వీటిపై విప్లవాత్మక మార్పులను సాహస్ స్వచ్ఛంద సంస్థ తీసుకు వచ్చింది. హుస్నాబాద్ మండల పరిధిలోని 17 గ్రామాలలో 2025 మే రెండవ తేదీన ఈ సంస్థ యొక్క ప్రాజెక్టు ఎక్కడ మొదలుపెట్టారు. అప్పటి నుండి ఇప్పటివరకు గ్రామాలకు ఎంచుకున్న గ్రామాలకు ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత గల గ్రామాలుగా తీర్చి దిద్దుతామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

**సాహాస్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: ఇటిక్యాల చిన్న**



మొదట గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త గురించి మాత్రమే ప్రజలకు కొంత అవగాహన ఉండేది ఈ ప్రమాదకరమైనటువంటి చెత్త విషయంలో ప్రజలకు కొంత అవగాహన లేకపోవడంతో ఎట్లా అయితే చెత్తను చెత్త బండికి ఇస్తారు అలాగే ఇచ్చేవారు కానీ మేము గ్రామాలలోకి వెళ్లిన తర్వాత తడి పొడి ప్రమాదకరమైన చెత్త విషయంలో ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగింది తడి చెత్త వల్ల కలిగే ప్రమాదం పొడి చెత్త వల్ల కలిగే ప్రమాదం ప్రమాదకరమైన చెత్త అంటే అసలు ఏంటి అనే విషయంపై గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించి చెత్తను సేకరిస్తున్నాం. గ్రామాలలో సైతం ప్రజలు మేము కల్పించిన అవగాహన అనుకూలంగా చెత్తను ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు గ్రామాలలో మంచి మార్పు కనబడుతుంది. గ్రామాలలోని పాలకవర్గం సైతం మా సంస్థకు మంచి సపోర్ట్ ని అందిస్తుందని అన్నారు.

# పది పరీక్షలకు 39 మంది గైర్హాజరు

## జిల్లాలో మొత్తం హాజరు 99.74 శాతం నమోదు.. మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన వార్షిక పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి14(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 12,740 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 12,701 మంది విద్యార్థులు హాజరయ్యారు. 39 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 12,720 మందికి గాను 12,687 మంది హాజరుకాగా, 33 మంది గైహాజరయ్యారు. అలాగే ప్రైవేట్ అభ్యర్థుల్లో 20 మందికి గాను 14 మంది హాజరుకాగా, 6 మంది గైహాజరయ్యారు. జిల్లాలో మొత్తం హాజరు శాతం 99.74 శాతంగా నమోదైంది. జిల్లాలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం పాల్వంచ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల



హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాలలో మొత్తం 210 మంది విద్యార్థులకు గాను 209 మంది హాజరుకాగా, ఒకరు గైహాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు గాను 131 మంది హాజరుకాగా, నలుగురు గైహాజరయ్యారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి) అమలులో ఉందని, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం




## నాణ్యమైన వస్త్రాలకు కేరాఫ్ మాంగళ్య మాల్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ఖమ్మంలో మాంగళ్యకు మంచి ఆదరణ ఉంటుంది: నటి శ్రీ లీల

**ఖమ్మం ప్రతినిధి మార్చి 14 (నినాదం )**

తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో 2012లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మంలో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవంతో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునులలాగా వ్యాపారం చేస్తున్న వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమ వుతుందని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశి వాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తు లను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లలకోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతం లోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోవిజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9–10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్న ట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్ర మం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్ర మంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.




# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్....

## మొదటి రోజు 99.88%హాజరు.. పరీక్షా కేంద్రాల్లో భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ కట్టుదిట్టం

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 14 (నినాదం)**

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రకాశ్‌నగర్ రోడ్‌లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న తీరును, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానాన్ని, ప్రశ్నపత్రాల భద్రతను, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని సూచించారు. పరీక్ష గదుల్లో సరిపడా వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించా లని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.

జిల్లాలో శనివారం జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం హాజరు నమోదైంది. మొత్తం 16,962 మంది విద్యార్థులకు గాను 16,941 మంది పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి కృషిచేసిన బి. ఎం సంతోష్



**గద్వాల బ్యూరో మార్చి 14 (నినాదం)**

ప్రస్తుత ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ బి.ఎం. సంతోష్ గద్వాల జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో పూర్వపు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ మొదటిసారిగా సంతోష్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టాక జిల్లా పరిపాలనపై పట్టు సాధించారని కొనియాడారు. అన్ని శాఖల గురించి క్షుణ్ణంగా తెలుసుకొని జిల్లా అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. పూర్వపు కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ హైదరాబాదులో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో పనిచేసి మొదటి సారి జోగులాంబ గద్వాల జిల్లాలో కలెక్టర్ గా పనిచేయడంతో మంచి అనుభవం పొందానని, జిల్లా అధికార యంత్రాంగంతో కుటుంబ సభ్యుడిగా కలిసిపోయి పనిచేయడం జరిగిందన్నారు. జిల్లాలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను సజావుగా నిర్వహించడంలో పూర్వపు కలెక్టర్ సంతోష్ సహకారం మరువలేనిదని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసరావు, ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్ళు & రెస్టారెంట్లలో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు


## డొమెస్టిక్ సిలిండర్లు సీజ్

**ఖమ్మం, మార్చి 14(నినాదం):**

జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శనివారం ఖమ్మం టౌన్‌లో హోటళ్ళు,రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు హోటళ్ళు, రెస్టారెంట్లు గృహ అవసరాల కొరకు మాత్రమే ఉపయోగించవలసిన డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య (కమర్షియల్) అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో మొత్తం 20 డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇది చట్టవిరుద్ధమని జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పష్టం చేశారు.

**తీసుకున్న చర్యలు:**

అక్రమంగా వాడుతున్న మొత్తం 20 డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్లను సీజ్ చేశారు. సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.



డి సి ఎస్ ఓ మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లు ప్రభుత్వ సబ్సిడీపై సామాన్య గృహస్తుల కోసం మాత్రమే అందించబడతాయని, వాటిని వాణిజ్య అవసరాలకు దుర్వినియోగం చేయడం ఈసీ యాక్ట్ 1955, సెక్షన్ 6ఎ కింద శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు.

హోటళ్ళు, రెస్టారెంట్లు మరియు ఇతర వాణిజ్య సంస్థలు కేవలం కమర్షియల్ ఎల్పిజి సిలిండర్లు మాత్రమే వాడాలని, లేనిచో చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డి సి ఎస్ ఓ స్పష్టంగా తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని కూడా హెచ్చరించారు.

# అంబారుపేటలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

**మధిర, మార్చి 14 (నినాదం):**

ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మధిర మున్సిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు శనివారం రోజున 3 వ వార్డు (అంబారుపేట) కౌన్సిలర్ బెజ్జం రాజు ఆధ్వర్యంలో డోర్ టు డోర్ చెత్త బండి మరియు తడి–పొడి చెత్తపై వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజుకు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథంకు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# 10వ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల బ్యూరో మార్చి 14( నినాదం)**

పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

**గద్వాల బ్యూరో మార్చి 14 (నినాదం)**

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను ఎవరైనా బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు, సివిల్ సప్లై, తదితర శాఖల అధికారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలు, పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 11 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు,గ్యాస్ ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

**సంపాదకీయం**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానవి మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉచిత పథకాలపై సవిక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మొహమాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్పూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 వి టర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోవిటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# మొజ్తబా ఆచూకీ చెబితే.. 10మిలియన్ డాలర్లు

## రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

వాషింగ్టన్ :
ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆరఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

దుబయ్ :
దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెర్డ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి. వీధుల్లో జనసంచారం కనిపించడం లేదు.

## మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం

హైదరాబాద్ :
మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణికులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ `ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు శనివారం రద్దు అయ్యాయి. మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు. మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా ఆయా దేశాల ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేశారు. ఇరాన్ `ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడుల వల్ల అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ పూర్తిగా ప్రభావితమైంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ప్రధానంగా ఈ దేశాలకు వెళ్లాల్సిన విమానాలు నిలిచిపోయాయి. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, ఇరాన్, ఇజ్రాయిల్ విమానాలు రద్దు అయ్యాయి. విమానాల రద్దుతో ఎయిర్‌పోర్ట్‌లో వేచి ఉన్న ప్రయాణికులకు అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రయాణికులు విÖ విమానానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి సంబంధిత ఎయిర్‌లైన్స్ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. టికెట్ రీ`బుకింగ్ లేదా రీ`రూటింగ్ కోసం ఎయిర్‌లైన్ ప్రతినిధులతో మాట్లాడాలని అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయని... ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందే తమ విమాన సమయాలను ఒకసారి సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.




# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

### తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం
### కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, నినాదం:**

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎనఆరఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.



## కవ్వాల్ ఫారెస్ట్‌లో చిరుతపులి మృతి
### ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

మంచిర్యాల : వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ్ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత కనిపించకపోవడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాళ్లపేట రేంజ్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. ఈ ఘటనపై అటవీశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది వేటగాళ్ల పనిగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

దర్యాప్తులో భాగంగా అనుమానితుల కదలికలపై అటవీ శాఖ ప్రత్యేక బందాలు నిఘాపెట్టారు. పక్కా సమాచారంతో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి చిరుత గోర్లను స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల అవయవాల స్మగ్లింగ్ ముఠాతో వీరికి ఏవైనా లింకులు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చిరుతను వేటాడడం తీవ్రమైన నేరం. పట్టుబడిన నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు**
**మంత్రుల బృదం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ**
**కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు**
**సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి**
**వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు**
**ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం**
**రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు**
**బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి**
**రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్**

**విజయవాడ,మార్చి14(నినాదం):**
రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృదం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి వీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్‌తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

**దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం**
**ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక**
**భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం**
**ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో సీతక్క**

న్యూఢిల్లీ,మార్చి14(నినాదం):
బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక`ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ? గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని? సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన జనీబీసాబినీసా సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.



# బండి సంజయ్ 'అంజన్న ఆశీర్వాద యాత్ర'కు ఘనస్వాగతం

**మహాశక్తి ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో భారీగా పాల్గొన్న కాషాయ కార్యకర్తలు**
**తేనెటీగల దాడి... గాయపడిన కార్యకర్తలకు చికిత్స**
**కొండగట్టు వైపు సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర**



**కరీంనగర్, మార్చి 14(నినాదం):** కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" ఘనంగా ప్రారంభమైంది. యాత్రలో భారీ ఎత్తున కాషాయ కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. బండి సంజయ్‌తో కలిసి బీజేపీ నుంచి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాదయాత్రలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళు, భక్తి గీతాలతో యాత్ర మారుమోగింది. టెన్త్ తరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా హైవేపై క్రమశిక్షణతో కార్యకర్తలు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం యాత్ర రేకుర్తి మీదుగా కొత్తపల్లి వైపు సాగుతోంది. మార్గమంతా యాత్రకు స్వాగతం పలకడానికి కాషాయ కార్యకర్తలు పెద్ద ఎత్తున సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" భారీగా తరలివచ్చిన కాషాయ కార్యకర్తల నినాదాలతో ఉత్సాహంగా కొనసాగింది. బీజేపీ నుంచి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు బండి సంజయ్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళు, భక్తి పాటల మధ్య యాత్ర ఉత్సాహంగా సాగింది. పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ జామ్ లేకుండా క్రమశిక్షణతో కార్యకర్తలు హైవేపై పాదయాత్ర కొనసాగించారు. రేకుర్తి మీదుగా కొత్తపల్లికి చేరుకునే మార్గంలో దారి పొడవునా కార్యకర్తలు యాత్రకు స్వాగతం చెప్పేందుకు సిద్ధమయ్యారు. రామడుగు మండలంలోని కోన్ రావుపేట సమీపంలో కార్యకర్తల భారీ రద్దీతో పాదయాత్ర వేగాన్ని కేంద్ర మంత్రి కొంత తగ్గించారు. ఈ సందర్భంగా యాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు కార్యకర్తలు ఎగరేసిన డ్రోన్ సమీపంలోని చెట్టుపైనున్న తేనెతుట్టెను తాకడంతో తేనెటీగలు బయటకు వచ్చి కొందరు కార్యకర్తలపై దాడి చేశాయి. దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అప్రమత్తమైన బండి సంజయ్ గాయపడిన కార్యకర్తలకు వెంటనే వైద్యుల ద్వారా చికిత్స చేయించారు. అనంతరం కొద్దిసేపు చెట్టు కింద విశ్రాంతి తీసుకున్నారు. కేంద్ర మంత్రికి కూడా వైద్యులు సాధారణ పరీక్షలు నిర్వహించారు. కొద్ది నిమిషాల తర్వాత మళ్లీ పాదయాత్రను ప్రారంభించిన బండి సంజయ్ ఇప్పటివరకు సుమారు 15 కిలోమీటర్ల మేర నడిచారు. కాసేపట్లో గంగాధర మండల కేంద్రానికి చేరుకుని అక్కడ మధ్యాహ్న భోజనం అనంతరం యాత్రను కొనసాగించనున్నారు. సాయంత్రం 6.30 గంటలలోపు కొండగట్టుకు చేరుకోవాలనే లక్ష్యంతో మండుటెండలో కూడా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" మళ్లీ ప్రారంభమైంది. గంగాధర మండల కేంద్రం నుంచి పాదయాత్ర కొనసాగిస్తున్న ఆయనకు కాషాయ శ్రేణులు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపాయి. భక్తి గీతాలు, కాషాయ జెండాలతో గంగాధర ప్రాంతం మారుమోగింది. ఇప్పటివరకు బండి సంజయ్ సుమారు 20 కిలోమీటర్లకు పైగా నడిచారు. మరో రెండు గంటల్లో కొండగట్టు చేరుకునేలా యాత్రను ప్రణాళికబద్ధంగా కొనసాగిస్తున్నారు. కాషాయ దండుతో కలిసి వేగంగా అడుగులు వేస్తున్న కేంద్ర మంత్రి, చెప్పులు లేకుండా తారు రోడ్డుపై సాక్సులతోనే నడుస్తూ యాత్ర కొనసాగించడం ప్రత్యేకంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డ్యూప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ ఇంచార్జి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భోజనం తర్వాత పెరుగా.. మజ్జిగా?..

## ఏది తింటే ఎక్కువ బెనిఫిట్స్..?

**భారతీయ భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు. కానీ, వేసవిలో కేవలం పెరుగు తినడం కంటే మజ్జిగ తాగడం వల్ల అదనపు ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కడుపులో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి మజ్జిగ ఒక అమృతంలా పనిచేస్తుంది. మరి పెరుగు ఎప్పుడు తినాలి? మజ్జిగలో ఏయే పదార్థాలు కలిపితే దాని శక్తి పెరుగుతుంది? అనే ఆసక్తికర విషయాలను ఇప్పుడు వివరంగా విశ్లేషిద్దాం..**




**1. అసిడిటీకి 'మజ్జిగ' మించినది లేదు!**

మీరు తరచుగా అసిడిటీ లేదా కడుపులో మంటతో బాధపడుతుంటే మజ్జిగ ఉత్తమ ఎంపిక.
**ఎందుకు?:** మజ్జిగ చాలా తేలికగా ఉంటుంది ఇందులో నీటి శాతం ఎక్కువ. ఇది కడుపులోని ఆమ్లాలను తటస్థీకరించి తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది.
**చిట్కా:** మజ్జిగలో కాల్చిన జీలకర్ర పొడి, నల్ల ఉప్పు లేదా పుదీనా కలిపి తాగితే గ్యాస్ సమస్య చిటికెలో మాయమవుతుంది.

**2. జీర్ణక్రియకు 'పెరుగు' బలం:**
పెరుగులో కాల్షియం, ప్రోటీన్ సాంద్రత ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.
**జాగ్రత్త:** ఎక్కువ పుల్లగా ఉన్న పెరుగు తింటే కొందరిలో అసిడిటీ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఎప్పుడూ తాజా పెరుగునే ఎంచుకోండి.

**3. మలబద్ధకం సమస్యకు విరుగుడు:**
మలబద్ధకంతో ఇబ్బంది పడేవారికి పెరుగు, మజ్జిగ రెండూ మేలు చేస్తాయి. ఇందులోని ప్రోబయోటిక్స్ పేగుల కదలికను మెరుగుపరుస్తాయి. అయితే, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతూ మలబద్ధకాన్ని వదిలించడంలో మజ్జిగ మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**4. రాత్రి పూట పెరుగు వద్దు!**
ఆయుర్వేదం ప్రకారం రాత్రి సమయంలో పెరుగు తినడం వల్ల జీర్ణక్రియ మందగించవచ్చు. రాత్రి పూట పెరుగు తీసుకోవడం వల్ల కఫం పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసిడిటీ సమస్యకు మజ్జిగ అత్యంత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

**గుర్తుంచుకోవాల్సిన విషయాలు:**
ఎప్పుడూ తాజా పెరుగునే వాడండి. పులిసిన పెరుగు వల్ల వికారం కలిగే ప్రమాదం ఉంది. అమితంగా తీసుకోవడం వల్ల కూడా కొన్నిసార్లు జీర్ణ సమస్యలు రావచ్చు.
పెరుగును బాగా చిలికి, వెన్న తీసేసి, తగినంత నీరు కలిపిన మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం.

# పచ్చి మిరపకాయలను పక్కన పెట్టేస్తున్నారా..?

## ఈ పచ్చి నిజం అస్సలు వదలరు..



**భారతీయ వంటకాల్లో పచ్చి మిరపకాయల వాడకం చాలా సాధారణం. చాలా మంది ప్రతిరోజూ ఒకటి లేదా రెండు రుచి కోసం పచ్చి మిరపకాయలను తింటారు.. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా మార్చడమే కాకుండా, శరీరానికి ప్రయోజనకరంగా భావించే అనేక పోషకాలను కూడా కలిగి ఉంటాయి.**

వాటిలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గణనీయమైన మొత్తంలో ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం వరకు అనేక విధాలుగా సహాయపడతాయి.

అయితే, చాలా మంది రోజూ రెండు పచ్చిమిరపకాయలు తినడం వల్ల లేదా ఒకేసారి తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం కలుగుతుందో తెలిస్తే.. ఆశ్చర్యపోతారు. కొందరు ఇది జీవక్రియను వేగవంతం చేస్తుందని, బరువును నియంత్రించడంలో సహాయపడుతుందని నమ్ముతారు.. మరికొందరు ఎక్కువ మిరపకాయలు తినడం వల్ల గ్యాస్, గుండెల్లో మంట లేదా కడుపు సమస్యలు వస్తాయని అంటున్నారు. రోజూ రెండు పచ్చిమిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రభావాల గురించి మీరు ఆసక్తిగా ఉంటే.. ఈ వ్యాసం మీ కోసమే. ఇక్కడ, పచ్చిమిరపకాయలు తినడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా హానికరంగా ఉంటుందా..? అనే విషయాలను నిపుణుల నుంచి తెలుసుకుందాం..

**నిపుణులు ఏమంటున్నారు?**
డైటీషియన్ లిమా మహాజన్ సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో, మీ రోజువారీ భోజనంలో రెండు పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని, ఇది శరీరానికి మేలు చేస్తుందని పోషకాహార నిపుణుడు చెప్పారు. నిజానికి, క్యాప్సైసిన్ శరీరంలో థర్మోజెనిసిస్ ప్రక్రియను పెంచుతుంది. ఇది జరిగినప్పుడు, శరీరం వేడిని ఉత్పత్తి చేయడానికి ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది.. ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. సరళంగా చెప్పాలంటే, పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరం ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.



పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పచ్చి మిరపకాయల్లో నిమ్మకాయల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుందని, అందుకే అవి రోగనిరోధక వ్యవస్థ, కొల్లాజెన్‌ను పెంచడంలో సహాయపడతాయని లిమా మహాజన్ వివరించారు.

**రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది..**
మిరపకాయలలోని క్యాప్సైసిన్ ఇన్సు లిన్ ప్రతిస్పందనను మెరుగుపరు స్తుందని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయని న్యూట్రిషన్ తన వీడియోలో వివరిస్తుంది. అందువల్ల, భోజనంతో పాటు రెండు పచ్చిమిరపకాయలు తినడం వల్ల తక్షణ గ్లూకోజ్ స్పైక్‌ను నివారిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది.




**శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది..**

వేసవిలో పచ్చిమిర్చి తినడం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుందని నిపుణులు అంటున్నారు. పచ్చిమిర్చిలోని వేడి గ్రాహకాలను సక్రియం చేస్తుంది.. మనం చల్లబరచాల్సిన అవసరం ఉందని మెదడుకు సంకేతాలు ఇస్తుంది.. కాబట్టి ఇది జరుగుతుంది. మిరపకాయలు తినడం వల్ల చాలా మందికి విపరీతంగా చెమట పడుతుంది. ఇది సహజంగా శరీరాన్ని చల్లబరుస్తుంది. అయితే, పచ్చిమిర్చి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, వాటిని పెద్ద పరిమాణంలో తినకూడదని నిపుణులు అంటున్నారు. మీకు ఏమైనా సమస్యలుంటే నిపుణులను సంప్రదించడం మంచిది.





# మిల్లెట్స్ కిచిడి..

## ఆరోగ్యానికి ఇదే బెస్ట్..

### ఇలా చేస్తే టేస్ట్ అదిరిపోతుంది మావ

**కావాల్సిన పదార్థాలు :** మిల్లెట్స్ ఒక కప్పు కొర్రలు లేదా సామలు, ఒక కప్పు పెసరపప్పు, రెండు చిన్న ఉల్లిపాయలు, రెండు టమాటాలు, క్యారెట్ ముక్కలు, ఒక కప్పు బీన్స్, 4 పచ్చిమిర్చి, అల్లం, అర టీ స్పూన్ పసుపు, రుచికి తగినంత ఉప్పు, అర టీ స్పూన్ జీలకర్ర, రెండు టీ స్పూన్స్ నెయ్యి, కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి.

ముందుగా మీరు ఏవి తీసుకుంటే అవి కొర్రలు కానీ సామలు కానీ ఒక పాత్రలో తీసుకుని వాటిని బాగా శుభ్రపరచుకుని ఒక ప్లేట్ లోకి తీసుకుని పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు స్టవ్ వెలిగించి కుక్కర్లో ఆయిల్ వేసి అర జీలకర్ర, కరివేపాకు ఆకులు , పచ్చిమిర్చి ముక్కలు , అల్లం పేస్ట్ ను వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత ఉల్లిపాయలు ముక్కలు కూడా మగ్గించాలి.

ఇక ఇప్పుడు టమాటా, బంగాళాదుంపలు , బీన్స్ ఇలా అన్ని వెజిటెబుల్స్ వేసి బాగా మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. ఆ తర్వాత అర టీ స్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి మిల్లెట్స్, పప్పు కూడా వేసి మిక్స్ అయ్యేలా కలపాలి.

చివర్లో రెండు గ్లాస్ లు నీళ్ళు పోసి కుక్కర్ మూత పెట్టి 6 విజిల్స్ వచ్చేవరకు మిల్లెట్స్ ను బాగా ఉడికించాలి. అది మొత్తం బాయిల్డ్ అయిన తర్వాత కిందకు దించేయండి. అంతే, వేడి వేడి మిల్లెట్స్ ఖిచిడీ. దీనిని పెరుగుతో తింటే రుచికరంగా ఉంటుంది.

# మెటా భారీ లేఆఫ్‌లు.. 16వేల ఉద్యోగాలకు కోత..?

కృత్రిమ మేధ రాకతో టెక్ రంగంలోని ఉద్యోగులకు ఈ ఏడాదీ కష్టకాలమే కొనసాగుతోంది. ఏఐతో ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. అందుకు తగ్గట్టుగానే దిగ్గజ కంపెనీల ప్రకటనలు కలవరపెడుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా భారీ ఎత్తున లేఆఫ్‌లకుసిద్ధమైనట్లు తెలుస్తోంది. దాదాపు 16వేల మందిని ఉద్యోగాల నుంచి తొలగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ఏఐ లో పెట్టుబడులను పెంచుతోన్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టాలని మెటా (వీమ్ఝ) భావిస్తున్నట్లు




సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను కంపెనీ టాప్ ఎగ్జిక్యూటివ్స్.. సీనియర్ లీడర్లతో పంచుకున్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. సంస్థ సిబ్బందిలోని దాదాపు 20 శాతం మందిని తొలగించాలని మెటా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కంపెనీలో 79వేల మంది పనిచేస్తున్నారు. అంటే.. దాదాపు 16వేల మందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు సమాచారం.

ఇదే నిజమైతే, 2022-2023 తర్వాత కంపెనీ చేపట్టబోయే అతిపెద్ద తొలగింపులు ఇవే కానున్నాయి. 2022 చివర్లో 11 వేల మందికి లేఆఫ్‌లు ఇచ్చిన మెటా.. ఆ మరుసటి ఏడాదే 10వేల మందిని విధుల్లో నుంచి తీసేసిన సంగతి తెలిసిందే. అయితే, తాజా కథనాలపై మెటా నుంచి అధికారిక స్పందనేదీ రాలేదు. ఇక, మెటా ప్రస్తుతం ఏఐ రంగంలో విస్తృతంగా పెట్టుబడులు పెడుతోంది. ఇందులో భాగంగానే 2028 నాటికి డేటా సెంటర్ల ఏర్పాటు కోసం 600 బిలియన్ డాలర్లు వెచ్చించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కంపెనీ ఇటీవల వెల్లడించింది.

# ఇంధన సర్‌ఛార్జీల బాదుడు.. అదే బాటలో 'ఆకాశ ఎయిర్'




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో విమాన ఇంధన (ూూఖీ) ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఆయా విమానయాన సంస్థలు ప్రయాణికుల నుంచి ఇంధన సర్‌ఛార్జీ వసూలు చేస్తున్నాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో సంస్థలు ఇప్పటికే ఈ ఛార్జీ విధిస్తుండగా.. తాజాగా 'ఆకాశ ఎయిర్' (ూూఝుయిఖ ూూఅతీ) కూడా ఈ జాబితాలో చేరింది. మార్చి 15 నుంచి దేశీయ, అంతర్జాతీయ విమాన టికెట్లపై రూ.199 నుంచి రూ.1,300 వరకు ఇంధన సర్‌ఛార్జీలను విధించనున్నట్లు ప్రకటించింది.

ప్రతి విమానానికి ఇంధన సర్‌ఛార్జీని వసూలు చేస్తామని, ప్రయాణ వ్యవధిని బట్టి చెల్లించాల్సిన మొత్తం మారుతుందని 'ఆకాశ ఎయిర్' ఓ ప్రకటనలో తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ సర్వీసులకు సంబంధించి మార్చి 15 నుంచి ఈ ఛార్జీలు విధిస్తామని వెల్లడించింది. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ పరిణామాల కారణంగా విమాన ఇంధన ధరలు భారీగా పెరిగాయని తెలిపింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటామని, అదేవిధంగా ఇంధన సర్‌ఛార్జీలను సమీక్షిస్తామని పేర్కొంది.

మార్చి 12 నుంచి దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో టికెట్లపై ఇంధన సర్‌ఛార్జీ విధిస్తున్నట్లు ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు ఇటీవల ప్రకటించాయి. మార్చి 14 నుంచి ఇండిగో సైతం ఒక్కో టికెట్‌పై రూ.425 నుంచి రూ.2,300 వరకు అదనపు భారం మోపుతోంది.

నినాదం మార్కెట్

# 2025-26లో భారత వృద్ధి 7.5%

### బ్యారెల్ ముడిచమురు సగటు ధర 70 డాలర్లు ఫిచ్ రేటింగ్స్ అంచనా

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత వృద్ధి రేటు 7.5 శాతంగా నమోదుకావొచ్చని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికీ వృద్ధి అంచనాలను 6.7 శాతానికి పెంచింది. 2026లో అంతర్జాతీయంగా ముడిచమురు సగటు ధర బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంటుందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4%, 2026-27లో 6.4% వృద్ధిరేటును గత డిసెంబరులో ఫిచ్ అంచనా వేసింది. 2026-27 ప్రథమార్ధంలో వృద్ధి నెమ్మదించొచ్చని గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్- 2026లో అభిప్రాయపడింది. సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధిరేటు 8.4% కాగా, డిసెంబరు త్రైమాసికంలోలో 7.8 శాతానికి తగ్గింది.

ఈ ఏడాది భారత వృద్ధికి దేశీయ డిమాండ్ దోహదపడుతుందని, వినియోగదారు వ్యయాలు, పెట్టుబడులు వరుసగా 8.6%, 6.9% పెరిగే అవకాశం ఉందని ఫిచ్ పేర్కొంది. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమయ్యాక చమురు ధర బ్యారెల్‌కు 30 డాలర్లు పెరిగి 100 డాలర్లకు చేరింది. హార్మూజ్ జలసంధి మూసివేత కారణంగా, ఈనెలలో చమురు ధర 90-100 డాలర్ల మధ్య ఉండొచ్చని, ద్వితీయార్ధం నాటికి 60 డాలర్ల మధ్యకు పడిపోవచ్చని ఫిచ్ భావిస్తోంది. దీని వల్ల 2026 వార్షిక సగటు ధర 70 డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. 2026లో ప్రపంచ జీడీపీ వృద్ధి 2.6 శాతంగా ఉంటుందని ఫిచ్ అంచనా వేసింది. చమురు బ్యారెల్ ధర 100 డాలర్ల వద్ద స్థిరంగా ఉంటే, ప్రపంచ



సరఫరాపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఫిచ్ ముఖ్య ఆర్థికవేత్త బ్రియాన్ కౌల్టన్ హెచ్చరించారు. జనవరి, ఫిబ్రవరిలో ఆర్థిక కార్యకలాపాలు స్వల్పంగా నెమ్మదించినప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగానే ఉందని, రుణాల వృద్ధి ఇంకా రెండంకెల స్థాయిలోనే ఉందని ఫిచ్ తెలిపింది. 2026 డిసెంబరుకు రిటెయిల్ ద్రవ్యోల్బణం 4.5 శాతానికి పెరిగే అవకాశం ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రెపో రేటును 5.25% వద్దే ఈ ఏడాది, వచ్చే ఏడాది కూడా కొనసాగించవచ్చని అంచనా వేసింది. జాతీయ ఖాతాల డేటాను సవరించడం (బేస్ ఈయర్‌ను 2011-12 నుంచి 2022-23కి మార్చడం) వల్ల జీడీపీ వృద్ధి ఇప్పుడు మరింత స్థిరంగా కనిపిస్తోందని ఫిచ్ పేర్కొంది.

## ఘనంగా యువ నేత ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎల్ బినగర్, (నినాదం):** రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వాసవి కాలనీ లో నిర్వహించిన సేవా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు, పారిశుద్ధ్య కార్మికులకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలుక ఉపేందర్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారు అని కొనియాడారు. యువతను ఏకం చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని, రాబోయే రోజుల్లో ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకుడిగా ఆయన సేవలు మహేశ్వరం నియోజక వర్గానికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావు, రమేష్ నేత, సురేష్, ముప్పిడి లింగస్వామి గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్,శేఖర్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్, రామారావు, నర్సింహరెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్ద పూర సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి రాజీవ్ గాంధినగర్ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సాయి రాజ్, ఏరోళ్ల విష్ణు, ఆలేటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బాల బ్రహ్మ చారీ, శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

### కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత



**జవహర్ నగర్, మార్చి 14 (నినాదం):** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కీసర సర్కిల్ ని స్వచ్ఛమైన, పర్యావరణ హిత సర్కిల్ గా మారుస్తున్నామని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన.... ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం 9వ రోజు కీసర సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఈబి వేస్టేజ్ మెగా కలెక్షన్ డ్రైవ్ ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత హాజరై మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలోని ప్రాంతాలన్నీ పర్యావరణ పరంగా స్వచ్ఛంగా ఉండాలని ఉద్దేశంతో ఈ మెగా డ్రైవ్ ను చేపట్టామని, ప్రజలకు నిరుపయోగంగా ఉన్న ఈ వేస్ట్ వస్తువులైన, పాడైన టీవీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, విసిఆర్లు, విసిపిలు, పాడైపోయిన కూలర్లు వాషింగ్ మిషన్లకు, తూముకుంట కలెక్షన్ పాయింట్, జవహర్ నగర్ వార్డ్ నెంబర్ త్రీ ఈ వేస్టేజ్ మెగా కలెక్షన్ పాయింట్లు లో సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పాం తోటలపై రైతుల ఆసక్తి

### త్వరలో సీఎం ఆయిల్ పాం ఫ్యాక్టరీని ప్రారంభిస్తారు

### మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట, మార్చి 14 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్న సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలన అనంతరం మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక టెక్నాలజీ తో నర్మిటలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ని సమయం కోరడం జరిగిందని అన్నారు. అదే రోజు 40 కోట్ల రూపాయలతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో గల ఆయిల్ పంప్ ఫ్యాక్టరీలో క్రూడ్ ఆయిల్ మాత్రమే తీయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, అద్భుతమైన భూగర్భ జలాలు, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం మూలంగా మన రాష్ట్రంలో వరిని అత్యధిక శాతం పండిస్తున్నారని దాంతో దేశంలోనే అత్యధిక వరి పండే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండే బియ్యాన్ని కొనలేనని తెగేసి చెప్పిందని ఈ సమయంలో పంట మార్పిడి చేసుకోవాల్సిన ఆవశ్యకత రైతులకు ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా ఎలాంటి చీడ, పీడ బాధలు, అడవి పందులు, కోతులు, వడగండ్ల వానల బాధలు లేని రైతుకు స్థిరమైన అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని అన్నారు. రైతులు ధైర్యంగా ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంటలు పండించాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా మొదటి సంతకం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి చేశానని అప్పుడు 12000 ఉన్న ధర ఇప్పుడు 21 546 కు చేరిందని అన్నారు. 25 వేల పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. . ఫ్యాక్టరీ ని ప్రారంభించడంతోపాటు 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మేళా నిర్వహించి, వ్యవసాయ పనిముట్ల ను ప్రదర్శించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మరియు అనుభవం గల ఆయిల్ ఫామ్ రైతులచే రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది అన్నారు అక్కడి అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ ఫామ్ కి తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నారు..ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది..ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.ఆయిల్ ఫామ్ అంటేనే తుమ్మల నాగేశ్వరరావు అని, ఫ్యాక్టరీ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. రైతులు సంతోషంగా ఉండాలంటే ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ.. సాధారణంగా వరిని పండించడం రైతులకు అలవాటైందని, పంట మార్పిడి చేసుకోక పోతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారని అన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అనేది ప్రభుత్వ మంచి సంకల్పం అని, లాభదాయకంగా వ్యవసాయం కొనసాగించాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు ముందు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. జిల్లా కలెక్టర్ కె.హైమావతి, ఆయిల్ ఫెడ్ ఎండి యాష్మిన్ భాషా, సిద్దిపేట సీపీ సాధన రష్మీ పెరుమాళ్ ఆర్డీవో సదానందం, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఆయిల్ ఫెడ్ అధికారులు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ టికెట్లపై వివాదం...

### హెచ్‌సీఏపై టీసీఏ ఆరోపణలు



**ఎల్ బినగర్, (నినాదం):** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం (ఉప్పల్)లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్ల పంపిణీపై వివాదం చెలరేగిందని, ప్రతి మ్యాచ్‌కు వేల సంఖ్యలో ఉచిత పాస్‌లు వస్తున్నప్పటికీ అవి యువ క్రికెటర్లకు అందడం లేదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి ఆరోపించారు. శనివారం దిల్షుక్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గురువారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఐపీఎల్ మ్యాచ్‌కు సుమారు 4,000 ఉచిత పాస్‌లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు అందుతున్నాయ ని తెలిపారు. అయితే ఆ పాస్‌లను అసోసియేషన్ అధికారులు తమ వద్దే ఉంచుకుంటున్నారని, నిజంగా క్రికెట్ ఆడుతున్న యువ ఆటగాళ్లకు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ పాస్‌లను ముందుగా హెచ్‌సీఏ, టీసీఏలో నమోదు చేసుకున్న యువ క్రికెటర్లకు ఇవ్వాలని టీసీఏ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే నిజమైన ఆటగాళ్లను ప్రోత్సహించాల్సిందేనని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఉప్పల్ స్టేడియంలో భద్రతా అంశాలపైనా టీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తుందన్నారు. అగ్నిమాపక భద్రతా అనుమతులు లేకుండానే మ్యాచ్‌లు నిర్వహిస్తే ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించకపోతే ఐపీఎల్ మ్యాచ్‌లను ఇతర రాష్ట్రాలకు తరలించే పరిస్థితి రావచ్చని కూడా పేర్కొన్నారు. అదే విధంగా హెచ్‌సీఏలో పరిపాలనను శుభ్రం చేయడానికి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని నియమించాలని టీసీఏ కేంద్రాన్ని కోరారు. మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్ కూడా కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదని ఆరోపించారు. హెచ్‌సీఏలో మొత్తం ఆర్థిక అవకతవకలు రూ.300 కోట్లకు పైగా ఉండవచ్చని టీసీఏ అంచనా వేసింది. రాజకీయ నాయకులు, పవర్ బ్రోకర్లు, ప్రైవేట్ అకాడమీలు కలిసి తెలంగాణ క్రికెట్‌ను దెబ్బతీస్తున్నారని పేర్కొంది. నిజాలు బయటపడే వరకు చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని గురువారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### • మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం (షాపూర్‌నగర్)లో వివిధ సమస్యలపై వచ్చిన నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం కూడా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అమీన్‌పూర్, మార్చి 14 (నినాదం):** మండలంలోని బీరంగూడ 270 జిహెచ్ఎంసి పరిధిలోని నల్లూరి హైట్స్ అపార్ట్మెంట్ కాలనీ వాసులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇటీవల లిఅమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డినిలి కలిసి తమ సమస్యను వివరించారు. కాలనీలో రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం, వాహనాల రాకపోకలు సరిగా లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. కాలనీవాసుల సమస్యలను విన్న శశిధర్ రెడ్డి వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. తన ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు నల్లూరి హైట్స్ అపార్ట్మెంట్ వద్ద సొంత నిధులతో సుమారు 124 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి



**సిద్దిపేట, మార్చి 14 (నినాదం):** నంగునూరు మండలంలోని నర్మేట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాణ్యత మెరుగుపరచాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులకు కడుపునిండా తినే విధంగా ఆహారం వండాలని ఎస్ఓ కు సూచించారు. రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించాలని భోజనం వసతి చదువు విషయంలో రాజీ పడవద్దని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చూసుకోవాలని ఎస్ఓను ఆదేశించారు.

# అంగన్‌వాడీల అభివృద్ధితో పిల్లలకు మేలు

### బక్రీచెప్యాల, తడ్కపల్లిలో అంగన్‌వాడీలను ప్రారంబించిన లేడీస్ సర్కిల్ ప్రతినిధులు



**సిద్దిపేట, మార్చి 14,(నినాదం):** అంగన్‌వాడీల అభివృద్ధితో చిన్నపిల్లలకు మేలు జరుగుతుందని లేడీస్ సర్కిల్ నేషనల్ ప్రెసిడెంట్ శీసం సబర్వాల్, శివాని టిబ్రివాల్, సికింద్రాబాద్ లేడీస్ సర్కిల్ 17చైర్‌పర్సన్ భావన సుమన్ అన్నారు. లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ లేక్ మొయినాబాద్ సంస్థ సహకారంతో సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల, తడ్కపల్లి గ్రామంలోని అంగన్‌వాడీలను రూ.4లక్షల వ్యయంతో పునరుద్ధరణ పనులు చేసి వాటిని సంస్థ ప్రతినిధులు శనివారం ప్రారంబించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ..రెండు గ్రామాల్లో అంగన్‌వాడీలను రేనోవేట్ చేశామన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లలో పిల్లలు ఆరోగ్య, ఆహ్లాదకర వాతావరణంలో ఆడుకోవడానికి అవసరమైన ఏర్పాట్లను సమకూర్చడం జరిగిందన్నారు. త్రాగునీటి ట్యాంకు, కిటికీలు, పెయింటింగ్, డోర్స్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెంటర్లను పరిశుభ్రంగా ఉంచడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని అంగన్‌వాడీ సెంటర్లను ఎంపిక చేసుకుని అందులో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బక్రిచెప్యాల గ్రామ సర్పంచ్ శ్రీలత, పంచాయితీ సెక్రటరీ శ్రీవాణి, అంగన్‌వాడీ సెంటర్ టీచర్ పద్మ, ప్రతినిధులు భావనసుమన్, గ్రామ నాయకులు శ్రీనివాస్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యులు రాజకీయంగా అభివృద్ధి సాధించాలి





### కొంపల్లిలో వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద

**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం):** మేడ్చల్ జిల్లా కొంపల్లిలోని హంస్, టాన్స్ కన్వెన్షన్‌లో శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం సుచిత్ర--కొంపల్లి శాఖ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా చిట్టిమల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తోట బిక్షపతి, కోశాధికారిగా వెంకటేశం, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా చీల రాము బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గ సభ్యులకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఉప్పల శ్రీనివాస్ గుప్త, చీకోటి ప్రవీణ్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ఆర్య వైశ్యుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని,ఆర్య వైశ్య సమాజం రాజకీయంగా అభివృద్ధి సాధించుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్, అయిత రాములు, మీడియా సెల్ కన్వీనర్ సుదీర్ మంకాల తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



## చట్టాన్ని ఉల్లంఘిస్తున్న హైడ్రా ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తాం






### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం):** రియల్ ఎస్టేట్ దందా కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ హైడ్రా చేస్తున్న ఆగడాలతో ఆందోళనకు గురవుతున్న బాచుపల్లి "ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా" బాధితులను శనివారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఎండిఏ ప్లాట్ల విక్రయాల కోసం రియల్ ఎస్టేట్ దందా చేసేందుకు గ్రీన్ జోన్ గా ఉన్న ప్రాంతంలో అక్రమంగా రోడ్డు వేస్తూ హైడ్రా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వమనేది ప్రజలకు అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ అనాలోచిత నిర్ణయాలను చేస్తూ హైడ్రా పేరుతో భయపెట్టడం సరికాదన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ హైడ్రా నిర్వహిస్తున్న ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా సంక్షేమ సంఘం సభ్యులు రాజిరెడ్డి, నాగిరెడ్డి, సంతోష్, ఆనంద్, రమణ, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, జ్యోతి నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు బస్తీల్లో పర్యటించిన జెకె శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట 280 డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు ఎంపీ ఈటెల రాజేందర్ నిధుల నుండి 16 లక్షల రూపాయలు మంజూరు చేశారు. శనివారం ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేక నిధుల నుండి సాంక్షన్ చేసిన మూడు బోరుబావులకు 12 లక్షల రూపాయలు మంజూరు కాగా ఒకటి జగద్గిరి నగర్ బస్తీలో 4 లక్షల రూపాయలతో, మైసమ్మ నగర్ "ఏ" బ్లాక్‌లో 4 లక్షలు "బి" బ్లాక్‌లో 4 లక్షలతో బోరుబావులు ఏర్పాటు చేయడం, ఆర్.జి.కె కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 4 లక్షల మంజూరు చేశారని జెకె శేఖర్ యాదవ్ తెలిపారు. వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్, బస్తి వాసులతో కలిసి శేఖర్ యాదవ్ ఆ పనులను చేపట్టుటకు ఏర్పాటు చేసే స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో జగద్గిరి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ ముదిరాజ్, వరలక్ష్మి, చిన్న దేవేందర్, యాదయ్య, మైసమ్మ నగర్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, అధ్యక్షులు బ్రహ్మాచారి, శ్రీకాంత్ యాదవ్, నాని, పిల్లి ఆంజనేయులు, పాపి రెడ్డి, ప్రమోద్, ఆర్.జి.కె కాలనీవాసులు శ్రీనివాస్ చారి, రాఘవయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యానికి రక్షణగా యార్డ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు

### ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



**వికారాబాద్, మార్చి 14(నినాదం):** ఆయా ప్రదేశాల నుండి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకోవస్తున్న నేపథ్యంలో నిల్వ ఉంచిన ధాన్యానికి రక్షణగా నిఘానిడాలో ఉండేందుకు వీలుగా దాదాపు 40 సీసీ కెమెరాలు గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ ల విజ్ఞప్తి మేరకు రైతుల సౌకర్యర్థం ఏర్పాటు చేస్తున్నట్లు ఏ ఎం సీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. మార్కెట్ యార్డ్లో స్థలాలని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ కార్యదర్శి ఫాసియొద్దీన్, గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు, కౌన్సిలర్, చిగుళ్లపల్లి.రమేష్ కుమార్, సిబ్బంది సాయి కుమార్, రాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన భవనం విస్తరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కాప్రా, మార్చి 14 (నినాదం) :** కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్‌లో ఉన్న బస్తీ దవాఖాన భవనం విస్తరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై భవనం విస్తరణకు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బస్తీ దవాఖాన భవనాన్ని విస్తరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విస్తరణ పనులు పూర్తయిన తరువాత మరింత మంది ప్రజలకు సౌకర్యవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ సోమశేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు బోస్, డా. సత్యవతి, కె ఈశ్వరయ్య, డా. ఆర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

## వినియోగదారులు అపోహలు నమ్మవద్దు.. జిల్లాలో 26 గ్యాస్ పంపిణీ కేంద్రాల ద్వారా సేవలు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్

### అన్ని శాఖల అధికారులతో గ్యాస్ సరఫరాపై సమీక్ష.. పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజ్, వివిధ శాఖల అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి14(నినాదం)**
జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు, వివిధ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎల్పీజీ సేల్స్ అధికారులు, జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల అత్యవసర సేవల కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లాలో ప్రస్తుతం మొత్తం 26 గ్యాస్ పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో హెచ్‌పీసీఎల్ – 14, బీపీసీఎల్ – 05, ఐఓసీఎల్ – 07 గ్యాస్ పంపిణీ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. వాటిలో సింగిల్ సిలిండర్ కనెక్షన్లు – 2,41,175, డబుల్ సిలిండర్ కనెక్షన్లు ––98,868, దీపం కనెక్షన్లు – 53,405, సీఎసఆర్ కనెక్షన్లు – 2,465, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎం యూవై) కనెక్షన్లు – 73,162 ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ రీఫిల్ బుకింగ్‌కు 45 రోజుల వ్యవధి ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే రీఫిల్ బుకింగ్‌కు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయంపై గ్యాస్ వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డెలివరీ అథెంటికేషన్ కోడ్ (ఓటీపి) వస్తుందని, ఆ కోడ్‌ను గ్యాస్ డెలివరీ ప్రతినిధికి తెలిపిన తరువాతే గ్యాస్ సిలిండర్ అందజేయబడుతుందని తెలిపారు

గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట్ల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్యాస్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, కమర్షియల్ సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హోటళ్లు మరియు కమర్షియల్ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం కోసం కమర్షియల్ సిలిండర్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ అవకాశాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి గ్యాస్ పంపిణీ కేంద్రం వద్ద అవసరమైతే ఒక వీఆరఓ, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు . డీలర్లు ప్రతిరోజు గ్యాస్ నిల్వలు, బుకింగ్ స్థితి, డెలివరీ వివరాలు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సూచించారు.

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లు అందేలా డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలు చేసే వారికీ అవసరమైన 5కేజీ ల సిలెండర్ లను సప్లై చెయ్యాలన్నారు.ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా ప్రక్రియ ప్రజలకు అంతరాయం లేకుండా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలెండర్ల రవాణా సమయంలో జాగ్రత్తలు పాటించాలని, రోజువారీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్యాస్ గోదాముల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అధికారుల తనిఖీల సమయంలో ఎవరైనా అడ్డంకులు కలిగించినా లేదా దాడులకు ప్రయత్నించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు గ్యాస్ సరఫరా సంబంధిత ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ప్రతి వినియోగదారునికి సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి , ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో జాప్యం వద్దు..

## నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలి

### ప్యాకేజీ-16 కాలువ పనుల్లో జాప్యంపై మంత్రి ఆగ్రహం
### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
### రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 14(నినాదం)**
కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకత పాటించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో ఏదుల, పాన్ గల్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీఓలు, డీపీఓ, డీఎల్పీఓలతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్దిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ పీడీ, ఏఈలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు.గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిధులను ఏ పనులకు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలో వివరిస్తూనే, గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి జూపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువ లైనింగ్, డిస్ట్రిబ్యూషన్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన.. ప్యాకేజీ–16 కాలువ పనుల్లో జరిగిన అవకతవకలపై సీఈ, ఎస్ఈ స్థాయి అధికారులను నిలదీశారు. పనుల్లో నాణ్యత లోపించడం, నిధుల దుర్వినియోగంపై అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే ఈ అంశాన్ని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్యాకేజీ–16కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వెంటనే అందజేయాలని ఆదేశించిన మంత్రి, త్వరలోనే తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు



# ఎస్సీ కార్పొరేషన్‌తో నిరుద్యోగ యువతకు ఉపాధి



### జోగులాంబ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి మార్చి 14 (నినాదం)**
షెడ్యూలు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం జోగుళాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ యువత ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025–26 ఆర్థిక సంవత్సరం క్రింద రూ.1.00 వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు (90% సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల త్రి చక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/గూడ్స్) వాహనాలకు (70% సబ్సిడీ), రూ.3.00 నుండి రూ. 7.00 లక్షల వరకు(రూ.5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) సోలార్ యూనివర్స్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లను లోన్ క్రింద ప్రకటించడం జరిగిందన్నారు. 21–50 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు, 21–60 సంవత్సరాలలోపు అభ్యర్థులు భూ సంబంధ, వ్యవసాయ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంవత్సర ఆదాయం రూరల్ వారికి రూ.1.50 లక్షలు, అర్బన్ వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదన్నారు. కుల, ఒక సంవత్సరంలోపు ఆదాయ ధృవ పత్రాలు, ఆధార్ కార్డ్ మరియు రేషన్ కార్డు కలిగిన దారిద్ర అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు టిజిఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా ధరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుంచి 24 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, రూమ్ నెం.ఎఫ్ –8, ఒకటవ అంతస్తు, ఐడిఓసి, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.



# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

### పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపికగామారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించక పోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు.

NINADAM CINEMA

# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ



### ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనురాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.




# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు

**ఈవెంట్ బద్దలై పోవాలన్న హరీశ్ శంకర్**

పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ–రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్–పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా

### సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి.

# దురంధర్-2 ప్రీ బుకింగ్స్ జోరు

### ఉస్తాద్ కు పోటీగా భారీగా టిక్కెట్ల అమ్మకాలు

హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ ద రివెంజ్ ' సినిమాకు ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోంది. బుకమైషోలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి టికెట్ అమ్మకాలు ఏమాత్రం తగ్గకుండా రోజురోజుకూ మరింత పెరుగుతున్నాయి. బాలీవుడ్ సినిమా అయినప్పటికీ, టాలీవుడ్ టైర్–1 స్టార్ హీరో సినిమా తరహాలో బుకింగ్స్ ట్రెండ్ కనిపించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. మార్చి 19న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ స్థాయిలో విడుదల కానుంది. నగరంలో ఇప్పటికే ఆ సినిమాకు రిలీజ్ ఫీవర్ నెలకొన్నప్పటికీ, దానికి ముందు రోజు అంటే మార్చి 18న ప్లాన్ చేసిన 'ధురంధర్ 2' ప్రీమియర్ షోలు కూడా భారీ స్పందనను సొంతం చేసుకుంటున్నాయి. ప్రస్తుతం నగరంలోని ప్రముఖ మల్టీప్లెక్సలలో టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలిలోని ఏఎంబీ సినిమాస్‌లో ప్రీమియర్ షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి. అలాగే ప్రసాద్స్ మల్టీప్లెక్స లో కూడా బుకింగ్స్ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో కొనసాగుతున్నాయి. నగరంలోని మిగతా మల్టీప్లెక్సలు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా టికెట్లు వేగంగా అమ్ముడవుతుండటంతో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాకి సంబంధించి కొన్ని అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినిమా రన్‌టైమ్ దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటం, ప్రేక్షకులను ఆలోచనలో పడేసే సూచనలు ఉన్నాయని అంటున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఇలాంటి సినిమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఈ అంశాలు ఏవీ 'ధురంధర్ 2' క్రేజ్‌ను తగ్గించలేకపోయాయి. ప్రస్తుతం కనిపిస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్‌ను చూస్తే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా కంటెంట్‌పై ఉన్న హైప్ కారణంగా ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787